ప్రశస్తమైన
హెూమియోపతిక్ అండ్ బయోకెమిక్ మందులకు
రామకృష్ణా హెూమియో స్టోర్స్
(అమెరికా హోమియోపతిక్ అండ్ బయోకెమిక్ మందుల దిగుమతిదారులు)
సాగర్ టాకీస్ సమీపమున హైదరాబాదు-1 :: జూబ్లీ రోడ్ విజయవాడ-1

సంపుటం 12 సంచిక 14 స్థాపితం 1925 రిజిష్టర్డు H నం. 46

గోలకొండపత్రిక

14-1-1959 హైదరాబాద్ బుధవారం నంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

సంక్రాంతి శుభ సమయమున మా హృదయ పూర్వక అభినందనలు!
మా వద్ద ధర్మవరం మొరంగు సిల్కు, నూలు చీరెలు, చోలీ కణుములు క్రొత్త నమూనాలలో వివిధ రంగులలో గలవు. ధరలు సరసము!!
ధర్మవరం సిల్క్ హౌస్
జనరల్ బజార్ (ఫోన్: 74085) సికింద్రాబాదు.
(Publicity Arts)

101007

స్నాతకోత్సవంపై విద్యార్థుల రాళ్ళవర్షం: 52 గురికి గాయాలు

పోలీసులచే అనేకసార్లు లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం

కాంగ్రెస్ అధ్యక్షతకు శ్రీమతి ఇందిరాగాంధీ

అభ్యర్థిత్వాన్ని అధిష్ఠానవర్గం నిర్ణయించినదనీ, వ్యతిరేకం ఏమీలేదనీ శ్రీ అల్లూరి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 18

కాంగ్రెసు అధ్యక్ష పదవికి శ్రీమతి ఇందిరా గాంధీ అభ్యర్థిత్వాన్ని బలపరచాలని నాగపూర్ కాంగ్రెసు మహాసభ సందర్భంగా అధిష్ఠానవర్గం నిర్ణయించినదని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు నేడిక్కడ విలేఖరులకు చెప్పారు.

ఒకటి రెండు రోజులలో 10 మంది ఆంధ్ర నాయకులు శ్రీమతి గాంధీ పేరును ప్రతిపాదిస్తూ పార్టీ సెక్రటేరియట్‌కు పంపుతారని శ్రీ అల్లూరి అన్నారు.

అగ్ర నాయకత్వంలో యువకులకు అవకాశమివ్వాలని భావించడం లలనమూ, ఆలోచనీయ వామపక్షం వైపు నిలిచి ఉండేటట్లు చేయడానికి నిధిష్ఠాన వర్గం ఆమె అభ్యర్థిత్వాన్ని నిర్ణయించిన దన్నారు.

తాను వివిధ పి.సి.సి. ల నాయకులకు యీ సూచన చేయగా శ్రీమతి గాంధీ ఎన్నికకు ఎవరూ వ్యతిరేకం చెప్పలేదని శ్రీ అల్లూరి అన్నారు.

బొంబాయి, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ దెలిగేట్ల సమర్థన

నాగపూర్, జన 18

బొంబాయి మరియు మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల దెలిగేట్లు నేడు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షస్థానానికి శ్రీమతి ఇందిరా గాంధీ పోటీనుప్రతిపాదించారు- బొంబాయి ప్రదేశ్ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి శ్రీ బి. చ్యవన్, కన్నమ్‌వార్, ఎమ్. ఎస్. శుక్ల, అంకర్, కె. కె. షా, మరో ముగ్గురు నంతశాలు చేశారు-

---

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

హైదరాబాద్, జనవరి 18

డిసెంబరు 20వ తేదీన వాయిదా పడిన రాష్ట్ర శాసనమండలి ఫిబ్రవరి 20వ తేదీనుండి జూబ్లీ హిల్లింగులోని కౌన్సిల్ హాలులో సమావేశం కాగలదు.

ముంగిరికి పేటల నిర్మూలన కృషి

ఇంకా జరగవలసింది చాల ఉన్నదని కె.సి.రెడ్డి

నిజామాబాద్, జనవరి 18

కేంద్ర గృహవసతి శాఖా మంత్రి శ్రీ కె. సి. రెడ్డి నేటి సాయంత్రం బన్సీలాల్‌పేటలో బన్సీలాల్ మోతీలాల్ ధర్మసంస్థ కిరాయిదార్ల సంఘం తన గౌరవార్థం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రరాజధానీ నగరంలో ముంగిరికి పేటల నిర్మూలన కృషి జాగానే జరిగిందని అభినందిస్తూ, యింకా జరగవలసినది చాల ఉన్నదన్నారు.

ప్రయివేటు భూముల్ని ప్రభుత్వం స్వాధీనపర్చుకోడానికి శాసనబలం సరిపోక పోవడం రాష్ట్రంలో గృహవసతి, ముంగిరిపేటల నిర్మూలన పథకాలకు అవరోధంగా ఉందని ఆయనన్నారు. చట్టరీత్యాగల అవరోధాల్ని తొలగించి, ఆ పథకాలు త్వరితగతిని అమలు జరిగేటట్లు చూడాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పిస్తున్నదన్నారు.

డబ్బు ఉన్నా, భూముల స్వాధీనానికి తగు అధికారాలు లేకనే అమ్ముగూడ గృహవసతి కాలనీ నిర్మాణంలో జాప్యం జరిగిన విషయాన్ని ఆయన ఉదహరించారు.

గృహవసతి పథకాలకు ద్వితీయ ప్రణాళికలో ఆంధ్ర ప్రదేశ్‌కు రు. 7 కోట్లు కేటాయించబడినవన్నారు.

కిరాయి దార్ల సంఘాధ్యక్షుడు శ్రీ పులిరామ స్వామి. (ఎం.పి.) తన స్వాగతోపన్యాసంలో యీ కాలనీ చుట్టూగల ముంగిరి పేటల్ని నిర్మూలించాలని కోరారు.

మేయర్ శ్రీ నారాయణస్వామి, మున్సిపల్, కమీషనర్ శ్రీ మాధుర్, శ్రీ కె.ఎస్. నారాయణ ప్రభృతులు హాజరైనవారిలో గలరు.

(ఎ.ఎస్.ఎస్.)

ఆనంద్‌లోని పటేల్ గ్రామీణ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ నియామకానికి నిరసనగా విద్యార్థుల ప్రదర్శనలు

అహ్మదాబాద్, జన 18

ఆనంద్‌లోని సర్దార్ వల్లభాయి పటేల్ గ్రామీణవిశ్వవిద్యాలయానికి నేటి సాయింత్రం బొంబాయి గవర్నరు, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ అయిన శ్రీ ప్రకాశ స్నాతకోపన్యాసం యిస్తుండగా విద్యార్థులు రాళ్లు రువ్విన ఫలితంగా పోలీసు డి. ఐ. జి. శ్రీ పి. ఎం. పంత్‌తోసహా 52 గురు పోలీసు ఉద్యోగులు, తదితరులు గాయపడినారు.

ఉద్రిక్త జన సమూహాన్ని చెదరగొట్టడానికి అనేకసార్లు లాఠీఛార్జి జరిపినా ప్రయోజనం కలగక పోవడంతో పోలీసులు 18 సార్లు బాష్పవాయు ప్రయోగం చేయవలసి వచ్చింది. 5 టేర్‌గాస్ గ్రెనేట్లను ప్రయోగించారు. హింసాత్మక చర్యలు, క్రమశిక్షణ ఉల్లంఘన చర్యలకు 11 గురు విద్యార్థుల్ని అరెస్టు చేయడం జరిగింది.

గవర్నర్ వందన స్వీకారాన్ని పూర్తిచేసిన వెంటనే విద్యార్థులు, ప్రజలు ఆయన పట్ల నిరసనగా ప్రదర్శనలు ప్రారంభించారు. జాతీయ గీతం ఆలాపించబడుతుండగా విద్యార్థులు నినాదాలు ప్రారంభించి, వారిని సర్దడానికి ప్రయత్నించిన గవర్నర్‌పై రాళ్ళు రువ్వారు.

విశ్వ విద్యాలయ వ్యవస్థాపకుడు శ్రీ భాయాభాయి పటేల్ స్థానే విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా మాజీ బొంబాయి మంత్రి శ్రీ బాబూభాయి పటేల్‌ను నియమించినందుకు నిరసనగా స్నాతకోత్సవానికి ఛాన్సలర్ రాక సందర్భంగా ప్రదర్శనలు జరుపుతామని విశ్వవిద్యాలయ విద్యార్థుల కార్యాచరణ సంఘం కొన్ని రోజుల క్రితమే సూచించినది.

విద్యార్థులు స్నాతకోత్సవ పెండాల్ చుట్టూచేరి రాళ్ళు రువ్వడం ప్రారంభించారు. శ్రీ ప్రకాశ ఉంటున్న విశ్వవిద్యాలయ అతిథి గృహంపై కూడ రాళ్లు రువ్వారు.

స్నాతకోత్సవానికి వస్తున్న పెద్దల కార్లపైకూడ రాళ్లు రువ్వారు. వారిలో చాల మంది గాయపడినారు.

స్నాతకోత్సవం ముగిసిన తరువాత విద్యార్థుల ప్రదర్శనలకు వైస్ ఛాన్సలర్ శ్రీ బాబూభాయి పటేల్ స్వయంగా గవర్నర్‌కు క్షమాపణ చెప్పారు.

శ్రీ ప్రకాశ విలేఖరులతో మాట్లాడుతూ ఒక నిర్ణయం గైకొనబడిన సమస్యపై విద్యార్థులు యీ ప్రవర్తనను విమర్శించారు. ఈ నిర్ణయాన్ని మార్చుకోరితే యితర పద్ధతులున్నవి. ఇట్టి హింసాత్మకమైన ప్రదర్శనల్ని స్నాతకోత్సవ సందర్భంలో జరపడం శోచనీయమన్నారు-

ఈ రాత్రి గవర్నర్ గడపవలసిన విద్యానగర్ అతిథి గృహంనుండి ఆయన ఆనంద్ వెళ్ళారు. ఆయన గౌరవార్థం ఏర్పాటు చేయబడిన ఉత్సవాలన్నీ రద్దయినవి.

కార్పొరేషన్ పౌరవారం

గవర్నర్ సచార్ అభినందన

హైదరాబాద్, జనవరి 18

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది వారాన్ని జరప నిర్ణయించుకొన్నందుకు అభినందిస్తూ పంపిన సందేశంలో నగరంలేక పట్టణంలో నివశించే వారికి పౌరసత్వం గురించి బాగా తెలియజెప్పాలనీ, పౌర బాధ్యతను వారిలో పెంపొందింపజేయాలనీ అన్నారు.

ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థలు యిట్టి ఉత్సవాలకు పూనుకోవడం ఎంతయూ అభినందనీయమని ఆయన న్నారు.

.....

జహీరాబాద్‌పద్ద స్త్రీపై అత్యాచారం

కత్తితో పొడిచి పైగల నగల అపహరణ

జహీరాబాద్, జనవరి 18

జహీరాబాద్ దొగ్గి గ్రామాలమధ్య భాగమ్మ అను స్త్రీని దొరక బుచ్చుకొని ఆమెపైగల నగల దౌర్జన్యంగా షహాబొద్దీన్ అనునతమ లాగుకొన్నాడు.

భాగమ్మ జహీరాబాద్‌కు సామానులు కొనుక్కొడానికి వెళ్ళి తన గ్రామానికివెళ్ళుచున్నది. సాయంసమయం ఒంటరిగా స్త్రీ ఉన్నదని గ్రహించి కత్తితో పొడిచాడు. మీదగల నగలను ఆమె కొనుక్కొని వెళ్ళుతున్న సామగ్రిని ఊడలాగుకొన్నాడు. నిస్సహాయ స్థితిలో పడిఉన్న ఆస్త్రీ అనుపత్రిలో చేర్చబడినది. పరిస్థితి అందోళన కరంగా ఉన్నది. పోలీసులు కేసు రిజిష్టరు చేసుకొని షాబొద్దీన్‌ను అరెస్టు చేశారు. అతనివద్ద దొంగిలించ బడిన కొంతసామగ్రి పట్టుబడినది.

ఐరోపా, ఇండియాలలో ఐక్ పర్యటన

వాషింగ్టన్, జన 18

వచ్చే వేసవిలో ఐరోపా దేశాలలో పర్యటించాలని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ భావిస్తున్నారనీ, అయితే యింకా నిర్ణయమేదీ గైకొనబడలేదనీ వైట్‌హౌస్ ప్రతినిధి జేమ్స్ హాగర్టీ విలేఖరులకు చెప్పారు.

ఐరోపా పర్యటన అనంతరం ఐసెన్‌హోవర్ ఇండియా వెడుతారా? అని ప్రశ్నించగా భారత దేశంలో పర్యటించాలనే అభిమతాన్ని అరేండ్లుగా ఆయనవెలిబుచ్చుతున్నారన్నారు.

రాజధానికి నేడేటిటోరాక

ఉభయదేశాల ఆర్థిక సహకారంపై చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 18

యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో రేపు ఢిల్లీకి రాగానే రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని నెహూర్రా ప్రభృతులు ఘనమైన స్వాగతమిస్తారు. ఆయన నేడు మద్రాసుకు వచ్చారు. (వార్తా వివరాలు 2 వ పేజీలో).

1954 డిసెంబర్‌లో తొలిసారిగా టిటో భారతదేశంలో పర్యటించినప్పటికీ యిప్పటికే ఉభయదేశాల మైత్రి చాల ఎక్కువయింది. జనరల్ అసెంబ్లీ సమావేశంలో నిరాయుధీకరణపై ఉభయదేశాలూ కలసి నాలుగు ప్రతిపాదనల్ని తెచ్చినవి.

తన 10 వారాల విదేశీ పర్యటనలో టిటో యిప్పటికీ ఈజిప్టు, ఇండోనీషియా, బర్మాలను సందర్శించారు. నాసర్, సుకర్నో, నేవలతో చర్చించారు. నెహూర్రాతోకూడ రేపు చర్చలు ప్రారంభిస్తారు. ఎట్టి కూటముల ఏర్పాటుకైనా ఇండియా, యుగోస్లేవియా వ్యతిరేకం గనుక నెహూర్రా-నాసర్-టిటో కూటమి ఏర్పడగలదనే విదేశీ పత్రికల వార్తలకు ఆస్కారం లేదు.

టిటో, ఆయన కూడ ఉన్న ఉద్యోగులు ఢిల్లీలో ఉండగా ఉభయదేశాల ఆర్థిక సహకారంపై చర్చలు జరుగుతాయి.

మహాబలిపురం సందర్శన

మద్రాసు, జన 18: నేడిక్కడికి వచ్చిన టిటో యిక్కడికి 87మైళ్ళ దూరంలో గల మహాబలిపురంలోని చారిత్రక కట్టడాలను మూడు గంటలపాటు చూశారు. ఆ కట్టడాలను ప్రశంసిస్తూ వివరాలనడిగిన టిటో దంపతులు తెలుసుకొన్నారు. అక్కడ వారు కొబ్బరి నీళ్ళు త్రాగి విశ్రమించి సాయింత్రానికి మద్రాసుకు తిరిగి వచ్చారు.

భారత విదేశాంగ శాఖ ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ టిటో వెంట పర్యటిస్తున్నది.

.....

త్వరలో సాంస్కృతిక కేంద్ర నిర్మాణం

వివిధ అకాడమీల కార్యాలయాల ఏర్పరచుటకై

హైదరాబాదు, జనవరి 18

ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ హైదరాబాద్‌లో ఒక సాంస్కృతిక కేంద్రాన్ని నిర్మించ దలుస్తున్నది. ఇందు సంగీత నాటక అకాడమీ సాహిత్య అకాడమీ మరియు లలిత కళా అకాడమీల కార్యాలయాలు ఉంచబడటమే కాక ఇందు ఒక థియేటర్ గూడా ఉండగలదు. అందు సంగీత నాటక వృత్యకార్యక్రమాల ఏర్పరచుకొనవచ్చును.

1957 డిసెంబర్‌లో సంగీత నాటక అకాడమీ ఏర్పరచబడినది. దీని వార్షిక రిపోర్టులో ఈ ప్రతిపాదన వెల్లడింపబడినది.

.....

నోబుల్ బహుమతి సంస్థ ఉపాధ్యక్షుని రాక

భారతదేశం సందర్శన నిమిత్తం

బొంబాయి, జనవరి 18

నోబుల్ బహుమతి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ టికులిన్ భారతప్రభుత్వ అతిథిగా మనదేశాన్ని దర్శించడానికి వచ్చారు. ప్రొఫెసర్ టికులిన్ (స్వీడెన్) ప్రపంచపు గొప్ప కెమిస్టులలో ఒకరు. 1948లో నోబుల్ బహుమతిని పొందారు. వచ్చేవారం ఢిల్లీలో జరుగబోయే భారత సైంటిస్టుల మహాసభలో పాల్గొనగలరు. బొంబాయిలో వీరు మూడు రోజులు ఉండి వివిధ సంస్థల దర్శిస్తారు.

గాంధీజీ ఆశించిన గ్రామరాజ్య స్థాపన

తమకు కావలసిన వస్తువుల్ని గ్రామస్తులే ఉత్పత్తి చేసుకోవాలని రాష్ట్రపతి విజ్ఞప్తి

లోర్కండి, జన 18

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ నేడిక్కడ నాల్గవ అఖిల భారత విస్తృతక్షేత్ర పథకానికి ప్రారంభోత్సవంచేస్తూ గ్రామాలకు అవసరమైన వస్తువుల్ని గ్రామాలలోనే ఉత్పత్తి చేసుకొంటూ స్వయం సమృద్ధిని సాధించాలని గ్రామప్రజలకు విజ్ఞప్తి చేశారు. వారు సంతృప్తితో సుఖజీవనం గడపాలంటే తమకు కావలసిన వస్తువులకు బయటి ప్రాంతాలమీద దిగుమతిని పూర్తిగా విరమించలేక పోయినా, చాలవరకూ తగ్గించుకోవాలని రాష్ట్రపతి అన్నారు.

"ఈ విధమైన గ్రామ రాజ్యానికి గాంధీజీ ఉద్దేశించారు. దీనిని సాధించడం గ్రామస్తుల 'చేతిలోనే ఉంది." అని ఆయనన్నారు.

గ్రామాల అభివృద్ధికి ఢిల్లీ, కలకత్తా, బొంబాయి నగరాలలోకూర్చున్నవారు గాక గ్రామస్తులే పూనుకోవాలి. వివిధ రంగాలలో బాధ్యతను స్వీకరించడానికి ప్రజలు ముందుకు రావాలి.

గ్రామాల్ని సౌభాగ్యవంతం చేయడం ఎలాగో అన్నదే నేటి సమస్య అని రాష్ట్రపతి అన్నారు. వారికి ఎక్కువగా ప్రయోజనం కలిగే పథకాన్ని రూపొందించాలి. ఆహార సమస్యనుకూడ ముందు గ్రామాలలో పరిష్కరించాలన్నారు.

రాష్ట్రపతి ఆ తరువాత ఖిహిర్ వచ్చి రైలులో ఢిల్లీకి బయలుదేరివెళ్ళిపోయారు.

గమనిక

"సంక్రాంతి"పండుగ కారణంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపటి "గోలకొండ పత్రిక" వెలువడదు.

మేనేజర్.

కాంగోకు స్వాతంత్ర్యం

బెల్జియన్ ప్రభుత్వ ప్రకటన

బ్రసెల్స్, జన 18

ఎన్నికలు జరిపి, పార్లమెంటు ఏర్పాటుద్వారా తన స్వాతంత్ర్యాన్ని నిర్ణయించుకోగల ప్రజా స్వామ్య దేశంగా "బెల్జియన్ కాంగో"ను ఏర్పాటు చేయాలనే పథకాన్ని బెల్జియన్ ప్రభుత్వం నేడు ప్రకటించినది.

సిద్ధ మకరధ్వజ మాత్రలు
వీనియందు బంగార మధికముగా కలియును. కావున హయ, దగ్గు ఆయాసము, అతిమూత్రము, మధుమేహము, శుక్లనష్టము, నపుంసకత్వము మొదలగు వ్యాధులను నిశ్చయముగ నశింపజేయును. మరియు పక్షవాతము, జీర్ణించిన సవాయి వ్యాధులు, జీర్ణించిన సెగ వ్యాధులు, బలహీనత వాత వ్యాధులు, ఉన్మాదము అజీర్ణము, శుష్కించుట, మొదలగు వ్యాధులను ఉపశమింప జేయును. రక్త శుద్ధిని జేయును. శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును కలిగించును. ఇంత యేల? సమస్త వ్యాధులను నశింపజేయుననుటలో నెంత మాత్రము సందేహము లేదు.
వీనిని రాజౌషధముగ సేవించునెడల భోజనమైన వెంటనే తాంబూలముతో సేవింపవలయును. ఇది నాడికి పుష్టిని కలిగించును. రక్తవృద్ధిని రక్త శుద్ధిని జేసి నరములకు బలమును కలిగించుటలో శ్రేష్ఠమైనదగుటచే శుక్ల దోషములను ఆర్తవ దోషములను పోగొట్టి సంతానము లేని వారికి గూడ సత్సంతానము కలిగించును. సవాయిగాని సెగగాని జీర్ణించుటచే, కలిగిన ఋతుశూల గర్భ స్రావములు, నేత్రములు ఎఱ్ఱగ నుండుట, శరీరము చెచ్చగ నుండుట, చేతులు నల్లగనుండుట, గర్భములు తరచుపోవుట, పుట్టిన పిల్లలు తరచు మృతినొందుచుండుట మొదలగు వానిని నిస్సందేహముగా నశింపజేయును.
40 మాత్రలు రు. 15-0-0 లు.
శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి & సన్స్
రాజమండ్రి.

'సంక్రాంతి'కి మా అభినందనలు
'కోప్-ఫాబ్రిక్సు'
చేనేత వస్త్రములు
నాణ్యతకు
మన్నికకు
ప్రశస్తమైనవి.
1 రూపాయకు 6 నయాపైసలు రిబేటు ఇవ్వబడును.
ఆంధ్రదేశ చేనేత సహకార సంఘం లిమిటెడ్,
గవర్నరుపేట, విజయవాడ-2.

ఈఏడు బియ్యంపంట అధికమే

ఇక గోధుమ ఇబ్బంది గూడా తాత్కాలికమని కేంద్ర ఆహార ఉపమంత్రి శ్రీ ధామస్ వివరణ

కోయంబత్తూర్, జన 18

1956 - 57 కన్నా ఈ 1958-59 లో బియ్యం పంట మనదేశములో అధికంగా పండగల సూచనలు కాన్పిస్తున్నాయని కేంద్ర ఆహార ఉపమంత్రి శ్రీ ఎ-ఎమ్- ధామస్ ఇక్కడ పేర్కొన్నారు-

రబ్బీపంటవిస్తృతం బాగానేనంతృప్తికరంగా సాగినది- పంటగూడా అధికముగా అందగలదని ఆశింప వచ్చును అని వీరు పత్రికా ప్రతినిధులకు తెలిపారు- గోధుమ విషయమై దేశము ఎదుర్కొంటున్న కొరత తాత్కాలికమేనని గోధుమ ధర మార్కెట్‌లో అధికంగానే ఉన్నదని వీరు అంగీకరించారు- మనదేశపు వివిధ రేవులకుమనం దిగుమతి చేసుకొనే గోధుమ నెలకు నాల్గు లక్షల టన్నుల చొప్పున అందగలదు- ఈగోధుమరాకతోమార్కెట్ పరిస్థితి అభివృద్ధి చెందగలదు-

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టే విషయంలో త్వరలోనే వివరాలు రూపొందింపబడి ఈ నిర్ణయం అమలు పరచ బడగలదన్నారు-

బియ్యంధర తగ్గుముఖం

ఉత్తర దేశంలో బియ్యంధర తగ్గుముఖం పట్టిందనీ, యీ ఏడు పుష్కలంగాపంట లభించడంతో దక్షిణ దేశంలోకూడ ధరతగ్గితీరుతుందని శ్రీ ధామస్ నేడు కోయంబత్తూరునుండి మద్రాసు విమానంలో వచ్చినప్పుడు విలేఖరులకు చెప్పారు. ధరల్ని అదుపులో పెట్టడానికే తిండిగింజల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించాలని నిర్ణయించ బడిందన్నారు.

మార్కెట్‌లో మంత్రి అనుభవం

శ్రీ ధామస్ కోయంబత్తూర్ మార్కెట్‌కువెళ్ళి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మైదాపిండి కొనలేక పోయారు.

ప్రభుత్వం నిర్ణయించినధర రు. 88 కాగాబస్తా రు. 56కు అమ్మబడుతున్నది. ఆ డబ్బయినా యివ్వడానికి సిద్ధపడి కేమ్‌షోచరు యిమ్మంటే వ్యాపారి నిర్ణీత ధరకే బిల్లు యిస్తానన్నాడు. ఈ విషయాన్ని విలేఖరులకు చెబుతూ నిత్యావసర ఆహార పదార్థాల ధరల్ని తగ్గించడానికి ప్రయత్నిస్తానని ధామస్ అన్నారు.

గ్రోట్వాల్ నెహూర్రా చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 18

భారత ప్రధాని నెహూర్రా, తూర్పు జర్మనీ ప్రధాని డా॥ ఓటో గ్రోట్వాల్ నేటి సాయింత్రం రెండోపారి సమావేశమై సుమారు రెండుగంటల పాటు చర్చలు జరిపారు.

డా॥ గ్రోట్వాల్ రేపు ఉదయం అగ్రాకు బయలుదేరి వెడుతారు.

గమనిక

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం, హైదరాబాద్.
ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘము వారు సమర్పించుచున్నారు
నేడు (14-1-59) సా॥ 6-30 గంటలకు
అలాతుర్ బ్రదర్స్, మద్రాసు వారిచే
కర్ణాటక సంగీతము
ప్రవేశరుసుము: రు. 3/-: 2/-: 1/-.
రేపు (15-1-1959) సా॥ 6-30 గంటలకు
నల్లరామమూర్తి అండ్ పార్టీ, మద్రాసు (ఫిలిమ్‌స్టార్స్) వారిచే
"పమర సావిత్రి"- తెలుగు డ్రామ
ప్రవేశరుసుము: రు. 3/-: 2/-: 1/-:
ఎగ్జిబిషన్ థియేటర్, హైదరాబాద్ ఫోన్: నెం. 56325)

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము
హైదరాబాద్.
శునక ప్రదర్శన: జనవరి 17. 18 తేదీలలో

ఆంధ్రయువతీమండలి ఉద్యోగినుల వసతిగృహ సహాయార్థము
ఎగ్జిబిషను థియేటరులో
17-1-1959 శనివారం సా॥ 6-30 గం॥
శ్రీరామ విలాస సభ - తెనాలి
చిత్రాంగి
నాటకం ప్రదర్శింపబడును.
ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ అధ్యక్షతవహించుటకు దయతో అంగీకరించిరి.
నటవర్గము:- "పద్మశ్రీ" స్థానం నరసింహారావు. పులిపాటి వెంకటేశ్వర్లు, యం. లక్ష్మీనారాయణ, కె. సీతారామశాస్త్రి, శ్రీమతి దాపరి చంద్రశాంతం, కె. హైమావతి.
రుసుము :- రు 25/- రు 10/- రు 5/- రు 3/- రు 1/-
టికెట్లు ఈ ఫోను నంబర్ల వద్ద దొరుకగలవు:- 2945 లాల్ చౌకిడి 2496 హిమాయత్‌నగర్.
నీలం నాగరత్నమ్మ సంజీవరెడ్డి
ప్రెసిడెంట్.
ఆంధ్రయువతీమండలి.

పరిశ్రమ నిర్వహణలో పనివారలభాగస్వామ్యం

సలహా సంఘానికి ప్రారంభోత్సవం

జమ్షెడ్‌పూర్, జన 18

టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీలో మేనేజిమెంటులో కంపెనీ నిర్వహణలో పనివారలు తోడ్పడుటకు ఏర్పరచబడిన సమష్టి సలహా సంఘానికి ప్రారంభోత్సవం చేయబడినది.

ఈ సంఘం టాటా వర్కర్లయూనియన్ మరియు కంపెనీతో 1956 లో జరిగిన ఒప్పందాన్ని అనుసరించి ఏర్పరచబడినది. ఇందు వర్కర్ల ప్రతినిధులు 8 మంది యజమానుల ప్రతినిధులు 8 మంది ఉండగలరు. టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ డైరెక్టర్ ఇన్‌ఛార్జి జహాంగీర్ గాంధీ దీనికి ఇన్‌ఛార్జిగా ఉంటారు.

ఇది పరిశ్రమయొక్క ఉత్పత్తి రంగం, కార్మికుల సంక్షేమం మేనేజిమెంటు నివేదించే ఆర్థిక పారిశ్రామిక విషయాల పరిశీలించి సలహాలు ఇవ్వగలదు. షేర్‌హోల్డర్లు లేక మేనేజింగ్ ఏజెంట్‌తో కంపెనీ సంబంధాలు పన్నులు తదితర అంశాలు దీని పరిధిలో లేవు.

అంధులకు విద్యా సౌకర్యాలు

డెహ్రాడూన్‌లో జాతీయ కేంద్రానికై 68 లక్షలమంజూరీ

న్యూఢిల్లీ, జన 18

భారతదేశంలో అంధులకు విద్యాబోధన, శిక్షణ సౌకర్యాల కల్పన కృషి 1887వ సంవత్సరంలో అమృత్‌సర్‌లో తొలి పాఠశాల స్థాపనతో ప్రారంభమైంది. గత శతాబ్దం చివర పాలంకోటలోను, కలకత్తాలోను రెండేసి అంధ పాఠశాలలూ నెలకొల్పారు. అమెరికన్ మరాఠీమిషన్ అంధ పాఠశాల అని యింతకుముందు పిలువబడిన చాదర్ అంధ పాఠశాల, విక్టోరియా స్మారక అంధ పాఠశాల ఈ శతాబ్దం మొదట్లో బొంబాయిలో ఏర్పాటయినవి. వికలాంగులు, మానసిక లోపాలుగల వారి విద్యా, శిక్షణ, ఉద్యోగ సదుపాయాలకు సంబంధించిన అన్ని సమస్యలను గురించి ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికి 1949 లో ఒక జాతీయ సలహా మండలిని నెలకొల్పారు. అంధులకూ, చెవిటి వారికీ, వికలాంగులకూ, ఉన్నతవిద్య, సాంకేతిక వృత్తి శిక్షణలకు యిప్పుడు స్కాలరు షిప్పు లిస్తున్నారు.

1950 లో భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ డెహ్రాడూన్‌లో అంధ వయోజన శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పింది. అప్పటి నుంచీ దేశంలోని వివిధ ప్రాంతాల వారికీ ఆ సంస్థ సౌకర్యాలు విస్తృతం చేశారు. ఈ కేంద్రంలో 1957 లో స్త్రీలశాఖను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో 150 మంది పురుషులూ, 20 మంది స్త్రీలూ శిక్షణ పొందడానికి ఏర్పాట్లున్నాయి. 60 మంది స్త్రీలకు సౌకర్యాలుండేట్లు మహిళా శాఖను పెంపొందించాలని తలపెట్టారు. ఈ కేంద్రానికి ఒక వర్కుషాపు కూడా వున్నది. అందులో 20 మంది వృత్తి పనివారున్నారు.

అంధ విద్యాభివృద్ధికి తీవ్రమైన అవరోధం అందుకు తగిన వాఙ్మయం లేకపోవడమే. ఈ కొరతను తీర్చడానికి 1950 అక్టోబరులో కేంద్ర బ్రెయిలీ ప్రెస్సును నెలకొల్పారు. భారతీయ భాషలలో బ్రెయిలీ వాఙ్మయాన్ని తయారు చేయడమే యీ ప్రెస్సు యొక్క ప్రధాన కర్తవ్యం. బ్రెయిలీ పరికరాల ఉత్పత్తికి యీ ప్రెస్సులో ఒక వర్కుషాపు కూడా వున్నది. బనారస్ ఆగ్నేయాసియా కంతకీ యీ మాదిరి వర్కుషాపు యిదొక్కటే.

డెహ్రాడూన్‌లో అందులకు ఒక సమగ్రమైన జాతీయ కేంద్ర స్థాపనకు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 68 లక్షల రూపాయలు కేటాయించారు.



బ్రాంచి ఆఫీస్
3560, కింగ్స్‌వే, సికింద్రాబాద్

విళంబి సం॥ పుష్య శుక్ల॥ పంచమి
ఉ 9-29 పూ. భా సా 4-0
రా వ 2-33 మొ: 4-22 వరకు
సంక్రాంతి, తైమాసారంభః
(శాలివాహన శకము: 24-10-1880)
1959 జనవరి 14 బుధవారము.

విళంబి సం॥ పుష్య శుద్ధ॥ షష్ఠి
ప 11-14 ఉ. భా. రా 6-28
వర్జ్యంలేదు
(శాలివాహన శకము: 25-10-1880)
1959 జనవరి 15 గురువారము

సేన ఆవశ్యకత

"ధనికతత్వ వాదులు, సమాజ వాదులు, నియంతృత్వ వాదులు, పూర్వకాలపు రాజతంత్రవాదులు కూడా దేశరక్షణకు సేనలను ఏర్పరచుకొనుట తప్పదని విశ్వసించెడి వారు. అట్లే మన సర్వోదయ సిద్ధాంత వాదులు కూడ సేనలు అవసరమని భావించుచున్న యెడల, ఇంక మన సర్వోదయ సిద్ధాంత మే వ్యర్థమని నా దృష్టిని బట్టి నాకు తోచుచున్నది."

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జనవరి 14

బుధవారము

గోవా సమస్య

ఈసారి నాగపూర్‌లో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ వార్షిక సమావేశాలలో గోవా సమస్య కొంత ప్రాధాన్యము వహించినది. ఇట్లు జరుగుట చాల సహజమైన సంగతి. భారతదేశానికి స్వాతంత్ర్యమువచ్చి సుమారు పన్నెండు సంవత్సరాలు గడచుచున్నవి. ఈ పన్నెండు సంవత్సరాలలో మన దేశము నందలి ఫ్రెంచి పరిపాలిత ప్రాంతాలు విముక్తి పొందినవి. ఆసియా, ఆఫ్రికా ఖండాలలో పరదేశ పరిపాలన క్రింద నున్న దేశాలు క్రమక్రమముగా, స్వాతంత్ర్యము పొందుచున్నవి. కాని మనదేశములో పోర్చుగీసు పరిపాలనక్రింద నున్న కొద్ది భూభాగము మాత్రము ఇప్పటివరకు విముక్తి పొందలేదు. ఇది సమస్త భారతీయులకు సంతాపకరమైన సంగతి.

రవి యస్తమింపని సామ్రాజ్యమని పేరుగాంచినఇంగ్లీషుసామ్రాజ్యము దేశకాలపరిస్థితులను గమనించి, తన యధీనములోనున్న వలస రాజ్యాలను మెల్లమెల్లగా వదులుకొనుచున్నది. ఇంగ్లీషు సామ్రాజ్యముతో సమానమైన ఫ్రెంచి సామ్రాజ్యము కూడ కొంచెము ఆలస్యముగ నైనప్పటికిని తన యధీనములోనున్న విదేశప్రాంతాలను కొన్నింటిని వదలుకొనినది. మిగిలినవానినుండి గూడ నిష్క్రమించక తప్పదు. ఇటువంటి పరిస్థితులలో బుడతకీచులు మొండి పట్టుదల వహించి గోవా ప్రాంతములో అమానుష కృత్యాలను గావించుచు, తమ సామ్రాజ్యతత్వమును నగ్నరూపములో ప్రదర్శించుట అత్యంత శోచనీయము.

ఈ సమస్యపైన భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రసంగించుచు "..... గోవా భారతదేశములో అంతర్భాగము. గోవా భారతదేశములో లీనము కాకతప్పదు" అని ఉద్ఘాటించినారు. ఇప్పటికి పన్నెండు సంవత్సరాలు స్వతంత్ర భారతదేశములో గడచి పోయినప్పటికిని యీ విషయమై ఎటువంటి అభివృద్ధి జరుగలేదు. గోవాలోని స్వాతంత్ర్యోద్యమాలు అణచి వేయబడినవి. దేశభక్తులైన త్యాగమూర్తులు గోవా చెరసాలల్లో కృశించుచున్నారు. గోవా విషయమై ఇప్పటి వరకు నిర్వహింపబడిన సత్యాగ్రహోద్యమాల వలన ఫలితమేమియును కలుగలేదు. అందుచేత సత్వరభవిష్యత్తులో యీసమస్య పరిష్కారమగునను ఆశ కనుపించుటలేదు. ఓపికకుకూడ ఒక హద్దు ఉన్నది.

గడచిన పన్నెండు సంవత్సరాలలో గోవా సమస్య పరిష్కారమగుటకు బదులుగా ఇందులోకొన్ని క్రొత్తచిక్కులు గూడ ఉత్పన్నమైనవి. ఒక విధముగా యీ సమస్య అంతర్జాతీయసమస్యగా చేయబడి, కొన్ని అంశములు ప్రపంచ న్యాయస్థానము యెదుటనున్నవి. వీని నన్నింటిని గమనించినప్పుడు యీ సమస్య పూర్వముకన్న క్లిష్టతరముగా పరిణమించినదని చెప్పవలసి వచ్చుచున్నది. శ్రీ నెహ్రూ తమ ప్రసంగములో మన విధానము శాంతియుతమైనదనియు, ప్రపంచములో యీ విషయములో మనకుగల కీర్తికిభంగమురాగూడదనియు తెలిపినారు. ఈ విషయమై ఎటువంటి అభ్యంతరము లేదు. మన విధానము శాంతియుతమైనదే. మనము ఇతరులకు యే పద్ధతులు అనుసరణీయములని చెప్పుచున్నామో ఆపద్ధతులను మనము అమలు చేయవలసి యుండును. కాని మనసమస్యల పరిష్కారమును గూర్చిగూడ మనము ఆలోచించుకొనవలసి యుండును. విదేశప్రభుత్వాలు మన దేశపు సరిహద్దులలో కొన్ని భాగాలను ఆక్రమించుకొని పరిపాలించుచుండుట దుస్సహమైన విషయము. అందుచేత, గోవా సమస్యనుగూర్చి ఇతోధిక శ్రద్ధను వహించి, సాధ్యమైనంతత్వరగా దీని పరిష్కారమునకు చర్యలు తీసికొనుట అవసరము.

యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటో రాక

మద్రాస్‌లో ఘనమైన స్వాగతం

మద్రాసు, జన 18

నేటి ఉదయం రంగూన్ నుండి యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటో తమ స్వంత నౌకలో నవీముంబాయి తెంకాబోట్ తదితర పరివారంతో మద్రాస్ రేవులో దిగారు- వీరికి ఘనమైన స్వాగతం ఇవ్వబడినది-

భారత నౌకాదళ డిప్టీ కార్యదర్శి ఐ-ఎన్-ఎస్- గోదావరి, గోమతి, గంగా పదిహేను మైళ్ళు ఎదురువెళ్ళి మార్షల్ టిటోకు స్వాగతం పలికినవి- 21 తుపాకులు ఈ అతిథిగౌరవ సూచకంగా కాల్చబడినవి- నేటి ఉదయం సరిగా 8-45 నిముషాలకు మద్రాస్ రేవులోకి మార్షల్ టిటో నౌక "గాలెట్" వచ్చినది- ఈ నౌకలోకి ఇండియాలోని యుగోస్లావియా రాయబారి ఆతనిచెంట భారతాధ్యక్షుని సైనిక కార్యదర్శి బ్రిగేడియర్ ఫిఫ్ ఆఫ్ ప్రొటోకోల్ ఆర్-కె-టాండన్ విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ మద్రాస్ గవర్నర్ విష్ణురామ్ మెహరీ ముఖ్యమంత్రి కామరాజ్ నాడార్ వెళ్ళి టిటోను తోలుకొని వచ్చారు-

మార్షల్ టిటో వయస్సు 66 సంవత్సరాలు- వీరు భారతదేశానికి రావడం ఇది రెండవసారి- మద్రాస్ గవర్నర్ ముఖ్యమంత్రి, టిటో దంపతుల మెళ్ళో పులమాలలువేసి సత్కరించారు- భారత వైమానిక దళ యూనిట్లు నమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కామరాజ్ తన మంత్రిమండలి సభ్యులను ప్రధాన న్యాయమూర్తిని రాజ్యవర్గాల ప్రతినిధులను పరిచయం చేశారు- వేలకొలది ప్రజలు రోడ్డుకిరువైపులా నిలబడి టిటో రాజభవన్‌కు వెళ్ళుతుండటాన్ని చూచారు-

.....

"అభ్యుదయ యువక సమితి"

ముషీరాబాద్, జనవరి 18

అభ్యుదయ యువక సమితి రెండవ సర్వసభ్య సమావేశము 11 జనవరి నాడు శ్రీ సి-కె- నారాయణస్వామి గారి గృహములో 11 గం॥ ఉదయము జరిగింది.

ఈ దిగువవారు ఈసంవత్సర కార్యవర్గముగా ఎన్నికైనారు:-

అధ్యక్షులు:- ఎ- హన్మంత్‌రావు, ఉపాధ్యక్షులు: జమ్మురుల్ హసన్ ప్రధాన కార్యదర్శి: కె- యాదవరెడ్డి, కార్యదర్శి: సి-వి- మహేంద్ర, కోశాధిపతి: వి- బి- శంకరమ్, కార్యవర్గ సభ్యులుగా యస్- రాజ; యమ్- వీరబ్రహ్మచారి; ఎ- హన్మంత్‌రావు, జి-ఆర్- గోవింద్‌రాజ్; ఎ- అబ్రహామ్ ఎన్నికయినారు.

పోర్చుగల్‌లో ప్రజాస్వామ్యం?

లిస్బన్, జన 18

గతసంవత్సరం పోర్చుగల్ అధ్యక్ష ఎన్నికలలో పోటీచేసిన ప్రతిపక్ష అభ్యర్థి జనరల్ హంబెర్టో డెల్గాడో లిస్బన్‌లోని బ్రాజిల్ రాయబారి కార్యాలయంలో రాజకీయ శరణార్థిగా ఆశ్రయాన్ని కోరారు-

గత ముప్పది సంవత్సరాల పోర్చుగల్ చరిత్రలో అధ్యక్ష స్థానానికి మరో అభ్యర్థి నిలబడటం ఇదే ప్రథమం- ఈతనిపై ప్రభుత్వం కక్షకట్టినది-

చంద్రమండలం యొక్క చిత్రపటం

లెనిన్‌గ్రాడ్, జనవరి 18

చంద్రమండలం యొక్క సరికొత్త చిత్రపటాన్ని లెనిన్‌గ్రాడ్‌కు చెందిన ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు అలెగ్జాండర్ ఖబరోవ్ తయారు చేశారు. ఖబరోవ్ చాలా కాలంగా తాను దరుపుతూ వచ్చిన పరిశోధనల ననుసరించి యీ చిత్రపటాన్ని తయారు చేశారు.

చంద్రమండలపు ఉపరితలంలో యే యే భాగాలు యే యే కాలాలకు చెందినవో వివిధ రంగులలో తెలియజేయబడింది. చంద్రమండలంమీదివర్షాలు గూడా వివిధ కాలాల్లో ఏర్పడినట్లు ఖబరోవ్ వివరించారు.

చంద్రమండలపు నిర్మాణాన్ని గురించి అనేక గ్రంథాలను వ్రాసిన ఖబరోవ్ టాస్ విలేఖరికి ఇంకా ఇలా తెలియజేశారు:

ఇప్పుడు చంద్రమండలంలో మనకు కనబడే పర్వతాలు యేర్పడడానికి పూర్వం కొన్ని అగాధాలు యేర్పడ్డాయి. ఈ అగాధాలయినా ఒక్కసమయంలో యేర్పడినవి కావు. ఇలాంటి ఒకానొక అగాధంలోనే అగ్నిపర్వతం ప్రజ్వరిల్లినట్లు యీ మధ్య నికొలాయ్ కొజిరేవ్ అనే ఖగోళ శాస్త్రజ్ఞుడు కనిపెట్టాడు.

చంద్రమండలంపైనవివిధకాలాల్లో యేర్పడిన పొరలు మెట్లవలె అగాధాల అంచులలో కనబడుతూ ఉంటాయని చంద్రమండలాన్ని సంశోధించిన విజ్ఞానశాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. ఇలా మెట్లవలె కనబడుతూ ఉండే అంచులు దాదాపు 20,000 ఉన్నట్లు తెలుస్తున్నది. వీటినిబట్టి చంద్రమండలపు ఇప్పటి ఉపరి భాగం యేర్పడడానికి యెంతకాలం బట్టిందో అంచనా వేసుకోవచ్చును. అలాఏర్పడడానికి దాదాపు 150-200 మిలియన్ల సంవత్సరాలు పట్టి ఉండవచ్చును.

ఒకవేళ ప్రహ్మాండమైన ఉల్కలు చంద్రమండలానికి వచ్చి తగలడంవల్ల అక్కడి అగాధాలు యేర్పడివాయని అనుకొన్నట్లయినా, కొన్ని వేలసంవత్సరాలకు ఒకటి రెండు పర్యాయాలు అలా ఉల్కలు తగిలినా, చంద్రమండలపు ఇప్పటి ఉపరి భాగం యేర్పడడానికి కొన్ని కోట్ల సంవత్సరాలు పట్టి ఉంటుంది.

చంద్రమండలపు యీ చిత్రపటం చంద్రమండల ఉపరితలానికి సంబంధించిన సరికొత్త సమాచారాన్ని తెలియజేస్తుందని అలెగ్జాండర్ ఖబరోవ్ అన్నారు. రోదసీ నౌకమ చంద్రమండలంలో దింపడానికి ఉపయోగపడేందుకు ఇంకా యెక్కువ సమాచారంతో కూడిన చంద్రమండల చిత్రపటాలు మున్ముందు తయారు చేయబడబోతున్నాయి.

.....

మాస్టర్ తారాసింగ్

లాహోర్, జనవరి 18

లాహోర్ మరియు నాన్కానా సాహెబ్ లందుగల సిక్ గురుద్వారాలను అకాలీదళనాయకుడు మాస్టర్ తారాసింగ్ దర్శించి నిన్న సాయంత్రం అమృత్‌సర్‌కు తిరిగి వచ్చారు.

పాకిస్తాన్‌కు మాస్టర్ తారాసింగ్ వెళ్ళడం ఇదే తొలి పర్యాయం.

నాగొడవ

శ్రీ కాళోజి నారాయణరావు

ఆత్మీయ వియోగ బాధ
అణువు చిట్లి పలుకుగాధ
ఏ స్నేహమున మనలి
యింత వెలిగితి మో
ఆ స్నేహమును బాసి
ఆరిపోదామా?

కంటకాలకు తెదరి
జంటవిడిచి మనము
పూలపోయిని కూడ
కోలుపోదామా?

ఆత్మీయతను వలచి
అన్నివోర్చిన "మనము"
అంటువ్యాధిగ యెంచి
అంటెదురుట వింత

కీరాన్నముగ యెంచి
కోరికోరి కుడిచి
చేదుమిశ్రింగిన రీతి
ఖేదమొందుట వింత

తోడునీడై నిలిచి
వాడుకొని, వాడబడి
పాడు పాడాయెనని
నేడు యేడ్చుట వింత

మనసు మనసూగలిసి
మనుచు, మమతలు పెరగ
పొగడి పొగడి, నేడు
తెగనాడుటయు వింత.

నేటికలతల నోటి
కోటి కోరలు—నాటి
మేటి మమతలశాఖి
కాచేయుటయు వింత

స్నేహజలధిని యీది
మోహాల వాతబడి
పగబూను పాముపలె
పడగవిప్పుట వింత

అలవాట్లు వేరు వే
రైనంత మాత్రాన
మైత్రి రాణించదను
సూత్రంబు లేదెచట

నచ్చకెప్పినయంత
రచ్చకీడ్చినయట్లు
నొచ్చుకొను వృత్తిని
మెచ్చజాలదు మైత్రి

నేను యేవాడైన
నీవాడ ననుమాట
ఏనాడొ ఓనాడు
కానవచ్చును నీకు

ఏనాడొ ఓనాడు
యీనాటి చిక్కట్లు
వెలుగుసోకిన యంత
తొలగిపోవును నిన్ను

ఆనాటి వెలుగులో
యీనాటిశ్రమలన్ని
విడిపోవ నీవు నా
కడతేరి మనగలవు

"అన్న"మాటే అప్పు
డన్నమాటే నేను
విన్నమాటే నీవు
అన్నమాటే నిజము

ఎన్నిమాటలు అన్న
ఎన్నిమాటలు విన్న
'అన్న'మాటే యెప్పు
డన్నమాటే నిజము

ఈనాటి "నాగొడవ"
ఆనాటిగొడవే
ఈనేటి "కాళన్న"
ఆనాటి "కాళన్నే"-

....

భర్తను చంపిన ప్రియురాలు

సూర్యాపేట తాలూకాలో జరిగిన ఒక ఉదంతం

హైదరాబాద్, జనవరి 18

సూర్యాపేట తాలూకాలోని ఒక గ్రామంలో నివసించే నరసమ్మవయస్సు 27 సంవత్సరాలు తన ప్రేమికునితో పాటు పోలీసు కస్టడీలోనికి తీసుకొనబడినది. ఈమె తనభర్త రామయ్యను హత్య చేసినదట.

ఈ స్త్రీకి వెంకులు అను ఆతనితో అక్రమ సంబంధం ఏర్పడినదట. ఈ ఇద్దరు తమకు అడ్డుగా ఉన్న ఆమెభర్త రామయ్య పీడను వదలించుకొనదలచి అన్నంలో విషం కలిపి జనవరి 2వ తేదీన పెట్టారు. అతను ఆహారం తిని మరణించాడు. వెంకులు తప్పించుకొని పోయాడు. పోలీసులు గాలించి ఈ ఇద్దరిని పట్టుకున్నారు.

.....

అక్రమంగా బంగారం చేరవేత

బొంబాయి, జనవరి 18

ఒక సైకిల్‌కు దాని ట్యూబులలో రు. 12500 విలువగల బంగారాన్ని ఉంచి పైనుండి పైర్లు యథాప్రకారంగా తొడిగి తేలడగా బొంబాయి కస్టమ్సు అధికారులు పట్టుకొన్నారు. ఈ సైకిలును ఎవరుగూడా తమదని క్లెయిము చేయడంలేదు.

ఫిబ్రవరి 9న పార్లమెంటు బడ్జెటు సమావేశం

ఫిబ్రవరి 28న కేంద్ర బడ్జెటు ప్రతిపాదన, కొన్ని ప్రధాన అధికార బిల్లుల పరిశీలన గూడా

కొత్తఢిల్లీ, జనవరి 18

వచ్చేనెల 9వ తేదీన ప్రారంభమయ్యే పార్లమెంటు బడ్జెటు సమావేశంలో భారతప్రభుత్వ ఆర్థిక ఆహార ఎగుమతి దిగుమతి విధానాలపై చర్చ జరుగగలదు. లోకసభ మొత్తం 18 వారాలపాటు సమావేశ మవుతుంది. పార్లమెంటు సెంట్రల్ హాలులో రాష్ట్రపతి ఉభయసభల సమావేశాల ప్రారంభిస్తారు. అధ్యక్షుని ప్రసంగం తర్వాత అరగంటకు ఈసభలు వేర్వేరుగా సమావేశమై తమతమ కార్యకలాపాల కొనసాగిస్తాయి. ఫిబ్రవరి 28వ తేదీన కేంద్ర ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయి లోకసభలో 1959-60 బడ్జెటును ప్రతిపాదిస్తారు. ఫిబ్రవరి 28 శనివారం అవుతుంది. ఆనాడుసాయంత్రం 5 గంటలకు బడ్జెటు ప్రతిపాదింపబడగలదు దేశాయి ఆర్థిక మంత్రిత్వశాఖను స్వీకరించిన తరువాత ఇదే అతని తొలిబడ్జెటు. కాగలదు. రైల్వే బడ్జెటు ప్రతిపాదనకు ఇంకా తేదీ నిర్ణయింపబడలేదు. ఇది ఫిబ్రవరి రెండవవారంలోనే ప్రతిపాదింపబడగలదని భావించబడుచున్నది. ఈ సమావేశం ప్రధానంగా బడ్జెటుకొరకే ఉద్దేశింపబడినా ముఖ్యమైన ఇతర అధికార బిల్లులుగూడా చర్చకురాగలవు. ద్విభాషా బొంబాయి రాష్ట్ర విభజన బొంబాయి మైసూరు రాష్ట్రముల సరిహద్దు వివాదం గూడా చర్చకురాగలవు- అయితే ఇవి ప్రత్యేకంగా కాక అధ్యక్షప్రసంగం పైనను, హోం మంత్రిగారి డిమాండ్ల చర్చ పైనను సభలోకి తేబడగలవు.

తాటిబెల్లం పరిశ్రమ సాధిస్తున్న ప్రగతి

1957-58 సంవత్సర విశేషాలు

హైదరాబాద్, జనవరి 18

1957-58లో హైదరాబాదు ఖాదీ మరియు గ్రామ పరిశ్రమలబోర్డు ఆధ్వర్యమున పనిచేసే తాటిబెల్లం తయారీ కేంద్రాలు 5728 క్వింటాళ్ల నీరాను ఉత్పత్తి చేసినవి. ఈ పరిశ్రమలో 36 మందికి పనికల్పింపబడినది. వీరు తాటిబెల్లం తయారీలో శిక్షణ ఇస్తారు. రెండు కేంద్రాలలో 18 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వబడినది. పి ఆర్ లో 6 గురికి ఉద్యోగం ఇవ్వబడినది. రు. 7248విలువగల తాటిబెల్లం రు 56 విలువగల పంచదార ఉత్పత్తి చేయబడినది.

.....

గ్రంథాలయానికి శ్రమదానము

రాపెల, జన 18

గుంటూరు తాలూకా రాపెల గ్రామంలోని ఆంధ్రాభ్యుదయ గ్రంథాలయమునకు షెడ్‌ను నిర్మించు కార్యక్రమములో గ్రంథాలయ కార్యకర్తలు, గ్రామపెద్దలు, యువకులు కాలురు శ్రమదానము చేసిరి-

గొప్పవేలం అమ్మకము

లేగంపేట రైల్వేగేటు మరియు గ్రీన్‌ల్యాండ్ మధ్య వలియుద్దీన్ ప్యాలెస్ యెదుట మెయిన్ సిమెంట్ రోడ్ పైన 1959 జనవరి 18 వ తేది ఆదివారం ఉ॥ 10-30 గంటలకు వేలం జరుపబడును.

(1) పెద్దకాంపౌండులోగల "సర్దార్ మంజిల్" రెండంతస్తులబంగ్లా, విస్తీర్ణము సుమారు 8800 చ. గ. అన్నివిధములైన నవీన సౌకర్యములు గలది.

(2) మెయిన్ సిమెంట్ రోడ్‌పైగల 8 ప్లాట్లు ప్రతి ప్లాటు విస్తీర్ణము సుమారు 1000 చ. గ. నుండి 1600 చ. గ. గలిగియున్నది.

(3) కాంపౌండ్ గోడలోగల ఖాళీగా విస్తీర్ణము సుమారు. 88400 చ. గ.

అదేరోజు సా॥ 4-0 గంటలకు

రెడ్‌హిల్స్‌నందు నిలోఫర్ ఆస్పత్రి గేటు యెదుటగల ఒక బంగ్లా "ర్యాక్ ల్యాండ్" నెం. 11-4-652 విస్తీర్ణము సుమారు 8000 చ.గ. గలిగి అన్ని నవీనమైన సౌకర్యములతో యున్నది వేలం వేయబడును.

సంప్రదించండి:

రాయల్ ఆక్షనీర్స్ (రిజిస్టర్డు)
సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్ బజార్,
హైదరాబాద్. ఫోన్: 4544.

(A.A)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

రిజిస్టరైన కంట్రాక్టర్ల ప్రసిద్ధిపహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు సంగారెడ్డి, తూప్రాన్ రోడ్డు నిర్మాణము మైలు 16/0 నుండి 32/0 వరకు (రెండవ సెక్షన్) మెదకుజిల్లాకొరకు కోరబడుచున్నవి. టెండర్లు 29-1-1959 సాయంత్రము 3-0 గంటలవరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగాగల మెదక్ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును.

అదే రోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుచార్జ్ అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ. నెం.	వివరములు	
1.	కంట్రాక్టు పద్ధతి	పూర్తి కంట్రాక్టు
2.	బయానా ధనం మొత్తము	రూ॥ 6,600/-
3.	అగ్రిమెంటు బాండుప్రాయ సమయంలో చెల్లించవలసిన సెక్యూరిటీధరావత్తు	రూ॥ 6,600/-
4.	పని పూర్తి చేయవలసిన కాల పరిమితి	12 నెలలు.

ప్లానులు, స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయములో 12-1-59 నుండి 27-1-59 వరకు పనిదినములలో ఒక పెటుధర, అమ్మకము పన్నుతోసహా రూ॥ 25.50 రొక్కంగా చెల్లించి ఆఫీసు పనిచేయు యే రోజునైనా ఉదయం 11-0 గంటలనుండి సాయంత్రం 5-0 గంటలవరకు పొందవచ్చును.

సం. మహమ్మద్ ఉస్మాన్
సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి.
మెదకుసర్కిల్ హెడ్‌క్వార్టర్స్ హైదరాబాదు.

అద్భుతమైన 6 వ సంయుక్తవారము

సంక్రాంతి సంతోష సమయమున తప్పక చూడవలసిన

ఉత్తమ పౌరాణిక చిత్రము.



నటీనటులు :- * కృష్ణకుమారి, * బాలయ్య, * గుమ్మడి, * రాగిణి, * నాగయ్య * సంధ్య * రమణారెడ్డి.

సాగర్ — హైదరాబాదు
రాజేశ్వర్ — సికింద్రాబాదు

నేడు 2-30, 6-0 మరియు 9-30 గం॥

మరియు మార్కండేయ- వరంగల్.

(Trupix) (ఫిమ్రియారిలీజ్)

నేటిరాత్రి నేటిరాత్రి

శరత్ ఫిలిమ్స్

* పులి చేసిన పెళ్లి *

సెలెక్టు టాకీస్ - బొల్లారం

నేడు ఆటలు: 3 2-45, 6-0, 9-30 గం॥

మరియు అశోక్- నిజామాబాద్. రోజ్- కరీంనగర్.

హనుమాన్- మహబూబ్‌నగర్.

(Cima) (పూర్ణా విడుదల.)

శ్రీ భుజంగరావైద్యశాల

శాస్త్రీయ ఆయుర్వేదౌషధములు తయారుచేయు సంస్థ

ప్రొప్రయిటర్సు:

'భిషక్ శిరోమణి' పొన్నాడ పేరయ్య & సన్స్

హెడ్డాఫీసు: తాళ్ళరేవు, తూర్పుగోదావరి జిల్లా.

ఆంధ్ర దేశమున ప్రప్రథమముగా స్థాపింపబడి అపారకృషితోను, కడు నిపుణతతోను ప్రతి ఔషధమును తయారుచేయుటలో పేరొంది అనేక వేల వైద్యుల అభిమానమునకు పాత్రురాలై ఆంధ్రప్రదేశ్ యంతేగాక, భారతదేశమందలి అన్ని రాష్ట్రములందును, బర్మా, పెర్షియన్‌గల్ఫు మున్నగు విదేశములందుగూడ తన శాస్త్రోక్త ఔషధములకు పేరుప్రఖ్యాతు లార్జించుకొన్నది. అనేక ఆయుర్వేద సమ్మేళనము (Exhibition) లందు ప్రదర్శింపబడిన మా ఔషధములు ఆయుర్వేద నిపుణులు పరీక్షించి బంగారు పతకములు, యోగ్యతా పత్రములను బహూకరించియున్నారు. కావలసిన ఔషధములకు వ్రాయుడు. కేటలాగు వైద్యసలహా ఉచితము. 15 నయాపైసలు పంపినచో 1959 సంవత్సర కేలండరు ఇతర పూర్తివివరములు ఉచితముగా పంపబడును.

మహత్తరమైన 4 వ వారము

Cecil B DeMille's

THE TEN COMMANDMENTS

ది టెన్ కమాండ్‌మెంట్స్

(పంచరంగుల చిత్రము)

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

ఫోన్: 6555.

నేడు 3 ఆటలు: ఉ॥ 10-15, 5-0, 9-15 గం॥

అద్భుతమైన 4 వ సంయుక్త వారము.

పారిజాత పిక్చర్స్ వారి

* ఫిర్ సుభహ్ హోగి *

రా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, ముబారక్, లీలాచిట్నిస్, జగదీష్ సేఠి,

రెండు థియేటర్లయందు ఉ॥ 10-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు మరియు ఆటలమధ్యలో హెచ్చుతరగతులకుఅడ్వాన్సులుకింగ్.

నేడు సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటిని.

రాయల్ & లిబర్టి

హైదరాబాద్. హైదరాబాద్.

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

పసందైన 8 వ సంయుక్త వారము

వినోదముగా కాలక్షేపముచేయుటకు సాటిలేని మేటిచిత్రము.



జయంతి పిక్చర్సు వారి

పెళ్లినాటి ప్రమాణాలు

[తెలుగు]

తా:- నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, రమణారెడ్డి, యస్. వి. రంగారావు,

దీపక్ మహల్ & ప్యారడైజ్ రాజరాజేశ్వరి

హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

జనవరి 18 వరకు ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-0 & 9-15 గం॥

(Cima) నవయుగ రిలీజ్.

చెరకు ఫ్యాక్టరీ కార్మికులమధ్య ఘర్షణ

పదముగ్గురికి గాయాలు

బొరంగాబాద్, జన 18

ఇక్కడికి ముప్పది మైళ్ళదూరంలోగల రఘునాథనగర్‌లోని గంగాపూర్ చెరకు ఫ్యాక్టరీలో జరిగిన ఘర్షణయందు పదముగ్గురు గాయపడినారు. ఈ ఘర్షణలో ఉభయపక్షాలు రాళ్ళను బాహాటంగా రువ్వుకొన్నాయి. మూడు గంటలసేపు జరిగినకొట్లాటలో కొన్ని ఫాక్టరీ క్వార్టర్లకు నిప్పంటించబడినదని తెలుస్తున్నది. పోలీసులు వచ్చి పరిస్థితులను అదుపులోనికి తెచ్చారు. గాయపడినవారు చికిత్సకై బొరంగాబాద్ ఆస్పత్రికి తేబడినారు. ఈ మిల్లులో కార్మికుల రిక్రూట్‌మెంటులో స్థానికులకు ప్రాధాన్యమిమ్మని కార్మికులు అడిగారని దానికి అంగీకరించనందువల్ల స్థానిక హరిజన కార్మికులకు రాష్ట్రపు వెలుపలనుండి వచ్చిన కార్మికులకు కొట్లాట జరిగినదని తెలుస్తున్నది.

ఐసెన్‌హోవర్ మికోయాన్ సమావేశం

వచ్చే శనివారం జరుగగలదని ప్రకటన

వాషింగ్‌టన్, జన 18

వచ్చే శనివారం సోవియట్ ఉపప్రధాని మికోయాన్- యునైటెడ్ స్టేట్సు అధ్యక్షులు ఐసెన్‌హోవర్‌ల మధ్య జరిగే సమావేశంలో స్టేట్ సెక్రెటరీ జాన్ ఫాస్టర్ డల్లస్ గూడా పాల్గొనగలడు.

ఐసెన్‌హోవర్ మికోయాన్‌లు వైట్ హౌస్ లో కలుసుకొనగలరు. సమావేశం ఎంతసేపు జరిగేది కాలనిర్ణయం చేయబడలేదు. మికోయాన్ డల్లస్‌ను శుక్రవారంకలువనున్నాడట.

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

గురువారం, జనవరి 15

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 కోరుమిల్లి రామదాసు:నాదస్వరం (విజయవాడ నుండి కిలే) 7-45 సంగీత శిక్షణ. 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 స్త్రీ సంసార్ (ఉర్దూ) 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 కవ్వాలి నాత్ (భ), 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్ (భ), 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు,6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాటీలో కార్యక్రమము 7-00 తె-వా, 7-15 "మైగుడ్‌నెస్" హాస్య నాటిక (ఉర్దూ), రచన: "ఆవారా" 7-30 రసమయి [విజయవాడ నుండి కిలే], రాగం, తానం, పల్లవి టి. ఆర్. కృష్ణమాచారి: వీణ (తిరుచ్చినుండి కిలే) 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 ఆంగ్లంలో ప్రసంగం 8-55 విరామ సంగీతము (భ), 9-00అం-వా, 9-15 ఉ-వా, 9-30 గొల్లకలాపం కూచిపూడి యక్షగానం 10-30వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

90.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 వయొలిన్ త్రయము: నిలయ విద్వాంసులు 1-00 హైదరాబాదు ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీత్ [భ]. 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00హైదరాబాద్ ఎవలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె 9-15 లలితసంగీతం: కె. సూర్యప్రతిభ [విజయవాడనుండికిలే] 9-30హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు. 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 కోరుమిల్లి రామదాసు: నాదస్వరం 7-45 సంగీతశిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 వాద్యసంగీతము (భ): 1-00 కార్మికుల కార్యక్రమము [హైదరాబాదు నుండి కిలే], 1-30 మధురమణి అయ్యర్ (భ),1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు,6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 "రసమయి" 7-45 రాగం, తానం: వల్లవి టి. ఆర్. కృష్ణమాచారి: వీణ (తిరుచ్చినుండికిలే) 8-30 [ఢిల్లీనుండి కిలే]: 8-40 హైదరాబాదునుండి కిలే 8-55 విరామ సంగీతము (భ), 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం; కె. సూర్య ప్రతిభ 9-30 గొల్ల కలాపం కూచిపూడియక్షగానం. 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

ఆంగ్లో ఈజిప్షియన్ ఆర్థిక ఒప్పందం

కైరో, జన 18

రెండు సంవత్సరాల నుండి కొనసాగుతున్న ఆంగ్లో ఈజిప్షియన్ ఆర్థిక వివాద తుది పరిష్కారానికై బ్రిటిష్ కోశాగార సీనియర్ అధికారి సర్ డెనిస్ రికెట్- ఐక్య అరబ్ రిపబ్లిక్ ఆర్థికమంత్రి డాక్టర్ అబ్దుల్ కైసోనీల మధ్య సంప్రదింపులు ప్రారంభమైనవి. ఇరువదినాల్గు గంటలలోగా ఒప్పందం కుదరగలదని భావింపబడుచున్నది. బుధ లేక గురువారంనాడు ప్రపంచ బ్యాంకుఅధ్యక్షులు ఈజిప్ట్ కైరో నుండి బయలుదేరుతున్నారు. అతను బయలుదేరేలోగానే ఒప్పందం కుదరడం ఖాయమని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

సింగరేణిబొగ్గుగనులలో ఉత్పత్తి

హైదరాబాద్, జన 18

సింగరేణి కాలరీస్ బొగ్గుగనులలో 1958 లో జరిగిన ఉత్పత్తి 191427 టన్నులు- గత సంవత్సరం ఈనెలలో 199163 టన్నులుఉత్పత్తి అయిఉండెను- 1957 లో ఈ గనులలో బొగ్గు ఉత్పత్తి 1919496 టన్నులు 1958 లో జరిగిన ఉత్పత్తి 2116566 టన్నులు-

సోవియట్ ఆరోగ్య మంత్రిణికి ఉద్వాసన

మరొకరి నియామకం

మాస్కో, జనవరి 18

రష్యన్ మంత్రిమండలిలోగల ఒకే ఒక మహిళ మేరియాకో ప్రవిగినా తన మంత్రిత్వ బాధ్యతలనుండి వైదొలగింపబడి మరో ఉద్యోగానికి మార్చబడినదని సోవియట్ ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది. ఈమె ఆరోగ్యశాఖ మంత్రిణి, ఈ స్థానంలో ఆరోగ్యమంత్రిగా ఎస్-వి- కురాసెవ్ నియమింపబడినాడు ఈమె రష్యన్ వనితల సాంఘిక ప్రతిపత్తిని హెచ్చించాలని ప్రచారంచేసి ఉండెను.

అగ్గిపెట్టెల గృహపరిశ్రమ

జంట నగరాలలో సాధించిన అభివృద్ధి

హైదరాబాద్, జనవరి 13

హైదరాబాదు ఖాదీగ్రామ పరిశ్రమలశాఖకు అనుబంధంగా కల కుటీర అగ్గిపెట్టెల పరిశ్రమ అభివృద్ధి చెందుచున్నది. 1957-58లో 15 యూనిట్లు పనిచేసినవి. 6 వేల గ్రోసుల అగ్గిపెట్టెలు తయారయినవి. గత సంవత్సరం తయారు చేయబడిన అగ్గిపెట్టెలు 9 వేల గ్రోసులు. ఇవి అమ్మకంలో పెట్టబడగా ఇంతవరకు రు. 79 వందలు అమ్మకమయినవి. ఈ పరిశ్రమలో 650 మందికి పూర్తి కాల స్వల్పకాల ఉద్యోగాలు లభించినవి.

మార్కెట్ వివరములు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్ ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

ఫోన్ 4412.

హైదరాబాదు, జనవరి 18

20 కేజీలు. సల్లా	ఒక్కంటికి	
కొడ్డుబియ్యం	50-0-0	51-0-0
నెంబర్లు కొ॥	52-8-0	54-8-0
సాంబర్లు పా॥	66-0-0	68-0-0
కొత్తసాంబార్లు	58-0-0	54-0-0
మాకలు	32-0-0	40-0-0
వరంగల్ సాం॥పా	68-0-0	72-0-0
కందులుపెద్దవి కొ॥	65-0-0	66-0-0
కందులుచిన్నవి కొ॥	62-0-0	64-0-0
మినుములు	52-0-0	55-0-0
సెనగలు కొ॥	70-8-0	71-8-0
తెల్లం	36-0-0	48-0-0
పెసర్లు కొ॥	51-0-0	59-0-0
తెల్లజొన్నలు	37-0-0	41-0-0
పచ్చజొన్నలు	32-0-0	1[illegible]-0-0
మిరపకాయలు	90-0-0	94-0-0
పసుపు	53-0-0	58-0-0
వుల్లిగడ్డ కొ॥	18-0-0	24-0-0
చింతపండు కొ॥	70-0-0	85-0-0
నల్లవుప్పులవలు	29-0-0	29-8-0
తెల్లనువ్వులు	85-0-0	100-0-0
పద్దలు	40-0-0	42-0-0
పెద్ద కందిపప్పు	93-0-0	94-0-0
చిన్న కందిపప్పు	88-0-0	89-0-0
సెనగపప్పు	88-0-0	
పెసరపప్పు	88-0-0	89-0-0
మినుపపప్పు		72-0-0
లంకపిండి	73-0-0	74-0-0
ఆముదాలు		56-0-0

వెండి, బంగారు ధరలు

హైదరాబాదు, జనవరి 12

బంగారం	114-8-0
ఆర్నోక్ ఫీపులు	115-0-0
నవరను	73-8-0
వెండి100 తు.	192-8-0
చిల్లర తు 1 కి	1-15-3

నేటి రాత్రి నేటి రాత్రి

కుటుంబములకు అత్యుత్తమ ఆకర్షణీయ చిత్రము

తారాగణం :- * సావిత్రి * నాగేశ్వర్రావు * బేబిశశికళ * రేలంగి * సూర్యకాంతం * కన్నాంబ * వరలక్ష్మి * రంగారావు * రమణమూర్తి * కుటుంబరావు * డా॥ శివరామకృష్ణయ్య * వంగర.

నిర్మాత: డి. మధుసూదనరావు. దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు.

ప్యాలెస్ & అజంతా

హైదరాబాదు. సికింద్రాబాదు.

నేడు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటిని.

రామా - వరంగల్.

నవయుగ విడుదల

[Trupix]

నేడు సా॥ 3-30 నుండి ప్రారంభము

సత్యము కొరకు రాజ్యమును కూడా త్యజించిన రాజు ఉత్తమ గాథ.

ప్రభా పిక్చర్స్

"హరిశ్చంద్ర"

తా॥ సాహుమోదక్, సులోచన, కన్హయలాల్, నిరంజన్‌శర్మ, సూర్యకాంత్, సంకిదాస్, రుక్మాబా, కాంచన్‌మాల, చేతన్‌కుమార్.

దర్శకత్వం: ధీరూభాయ్ దేశాయ్ సంగీతం: సుశంత్ బెనర్జి.

ప్రభాత్ & ? ? ?

హైదరాబాద్. సికింద్రాబాదు.

(Trupix) జనరల్ ఫిలిమ్స్ ఏజన్సీస్ విడుదల.

మా పోషకులకులందరకు పొంగల్ శుభాకాంక్షలు

ఒక అబద్ధము అనేక అబద్ధములకు దారితీయును.

శేఖర్ వారి

* ఆఖరిదావ్ *

తా॥ నూతన్, శేఖర్, జానీవాకర్, సుభాషోటి, జీవన్.

దర్శకత్వం: మహేష్ కౌల్. సంగీతం: మదన్ మోహన్.

జమ్ఝుద్ - హైదరాబాద్

అలంకార్ & కమల్

సికింద్రాబాద్. హైదరాబాద్.

నేడు 3 ఆటలు:- 3-15; 6-15; 9-30

డిస్ట్రిబ్యూటర్స్: రషీద్ మెహత & కంపెనీ

PEARL

అఖిలభారత పారితోషిక ప్రదర్శనము, 1959

పశువుల ప్రదర్శనము (బహుమతుల పట్టిక)

	మురాఠీ దున్నపోతు :		
1	ఊరడించు	హిమయత్‌నగర్ సహకారమిల్క్ సప్లయి, లిమిటెడ్.	రు 5/-
	నాగపురి దున్నపోతు :		
2	1వ బహుమానము	సర్వయ్య కుమారుడు మల్లయ్య, నూర్‌ఖాన్‌బజార్.	25/-
3	2వ బహుమానము	రామయ్యకుమారుడు యాదయ్య, నూర్‌ఖాన్‌బజార్.	15/-
4	3 వ బహుమానము	చందులాల్ కుమారుడు కిషన్‌లాల్, ఉస్మాన్‌పాహి.	—
5	ఊరడించు	పెంటయ్య కుమారుడు కిషన్ చెంచల్‌గూడ.	
6	,,	పెంటయ్య కుమారుడు అగయ్య, అన్నారం.	5/-
	దేసి దున్నపోతులు :		
7	1 వ బహుమానము	మల్లయ్య కుమారుడు సానయ్య, చప్పల్‌బజార్. 25.	
8	2వ ,,	పెంటయ్య కుమారుడు మల్లేష్, లింగంపల్లి.	15/-
9	3వ ,,	మల్లయ్య కుమారుడు మల్లేష్, సీతారాంబాగ్.	10/-
10	ఊరడింపు	నర్సిమ్మ కుమారుడు మల్లయ్య, మల్లేపల్లి.	5/-
	మురాఠీ కడుపుతోనున్న ఆవులు :		
11	1వ బహుమానము	ఏ.ఏ. డైరీ, సలీమ్‌నగర్.	25/-
12	2వ ,,	వెంకయ్య కుమారుడు వీరప్ప, కాచిగూడ	15/-
13	3వ ,,	యస్. శాయన్న కుమారుడు మల్లయ్య, చప్పల్ బజార్.	10/-
14	,,	పైదుల్లా కుమారుడు నజీరుల్లా, అసిఫ్‌నగర్.	5/-
15	ఊరడింపు	మల్లయ్య కుమారుడు బాల్‌రామ్, చప్పల్ బజార్.	5/-
16	,,	హిమయత్‌నగర్ పాల సహకార సప్లయి లిమిటెడ్.	5/-
	వాగపురి గేదెలు. దూడలు :		
17	1వ బహుమానము	ఎ|రామన్ కుమారుడు శివరామ్, బేగంబజార్.	25/-
18	2వ ,,	హుస్సేని అబ్దుల్లా కుమారుడు అబ్దుల్ హై, |తూప్‌బజార్.	15/-
19	3 వ ,,	,, ,,	10/-
20	ఊరడింపు:	ఎ|రామన్ కుమారుడు చింతామన్, బేగంబజార్.	5/-
	నాగపురి గేదె, పడ్డలు :		
21	ఊరడింపు	బలరామ్ కుమారుడు శివరామ్, బేగంబజార్.	5/-
	నాగపురి కడుపుతోఉన్న గేదెలు :		
22	1వ బహుమానము	బలరామ్ కుమారుడు చింతామన్ బేగంబజార్.	25/-
23	2వ ,,	చింతామన్ కుమారుడు కిషన్‌లాల్, బేగంబజార్.	15/-
	మరత్‌వాడ గేదెలు, దూడలు :		
24	1వ బహుమానము	పెంటయ్య కుమారుడు అగయ్య, అసిఫ్‌నగర్.	25/-
25	2వ ,,	రామయ్య కుమారుడు చిత్తయ్య, ఆగాపుర.	15/-
26	3వ ,,	హైదర్ సాహెల్ కుమారుడు అలీ బాబు. |తూప్‌బజార్.	10/-
27	ఊరడించు	హుస్సేని అబ్దుల్లా కుమారుడు అబ్దుల్ హై |తూప్‌బజార్.	5/-
	మరత్‌వాడ కడుపుతోఉన్న గేదెలు :		
28	1వ బహుమానము	పాదెతుల్లాఖాన్ కుమారుడు నసరుల్లాఖాన్ ఆసిఫ్‌నగర్.	25/-
29	2వ ,,	పాదెతుల్లాఖాన్ కుమారుడు అయూబఖాన్ ఆసిఫ్‌నగర్.	15/-
30	3వ ,,	పాదెతుల్లాఖాన్ కుమారుడు ఇస్తాయిల్‌ఖాన్, ఆసిఫ్‌నగర్	10/-
31	ఊరడింపు	పాదెతుల్లాఖాన్ కుమారుడు సుల్తాన్‌ఖాన్, ఆసిఫ్‌నగర్.	5/-
	దేసీయ గేదెలు దూడలు :		
32	2వ బహుమానము	ఉమ్మర్ సయీద్ కుమారుడు ఖాజాసయీద్, మల్లేపల్లి	25/-
33	3వ ,,	హయాత్‌ఖాన్, చెంచల్‌గూడ	10/-
	దేసీయ గెదెపడ్డలు:		
34	ప్రత్యేక బహుమానము	ధనూలాల్ కుమారుడు కిషన్‌లాల్ ఉస్మాన్‌పాహి	5/-
	ఎద్దులు :		
35	2వ బహుమానము	శ్రీకృష్ణ గోరక్షణిసభ |బాంచి అనంతగిరి, రామ్‌బాగ్,	15/-
36	3వ ,,	పాశం మల్లయ్య కుమారుడు పాపయ్య సిద్దెంబర్ బజార్	10/-
37	ఊరడింపు	నయ్యద్ రసూల్ కుమారుడు షేక్ ఖాజాఅహమద్ మీరియాలమండి.	5/-
	దేవ్‌ని ఆవులు, దూడలు :		
38	1వ బహుమానము	కిషన్‌లాల్ కుమారుడు మన్నాలాల్, అబ్దుల్‌గంజ్.	25/-
39	2వ ,,	హిరామన్ కుమారుడు చింతామన్, బేగంబజార్,	15/-
40	3వ ,,	ఫకీరా కుమారుడు పత్తెయ్య, చిరాగల్లి వీధి,	10/-
41	ఊరడింపు	మల్లయ్య కుమారుడు పాపయ్య, మల్లేపల్లి,	5/-
42	,,	మల్లయ్య కుమారుడు కిష్టయ్య, ఘాసిమియాబజార్,	5/-
	దేవ్‌ని కడుపుతోఉన్న ఆవులు :		
43	1వ బహుమానము	శ్రీకృష్ణ గోరక్షణిసభ |బాంచి అనంతగిరి, రామ్‌బాగ్,	25/-
44	2వ ,,	అబ్దుల్ రహిమాన్ కుమారుడు నిజాముద్దిన్, మీరాలంమండి.	15/-
45	3వ ,,	మల్లయ్య కుమారుడు మల్లయ్య, వాంపల్లి,	10/-
46	ఊరడింపు	రామయ్య కుమారుడు శంకర్, వాంపల్లి.	5/-
47	,,	మల్లయ్య, కుమారుడు రాజయ్య, నవత్‌నగర్,	5/-
	దేవ్‌ని ఆవు పడ్డలు :		
48	ఊరడింపు	శంకరయ్య కుమారుడు మల్లయ్య, ఖూలోక్‌పుర్,	5/-
49	,,	లత్మయ్య కుమారుడు మల్లేశం, గౌసిపురా.	5/-
	దేసీయ ఆవులు, దూడలు :		
50	1వ బహుమానము	అమీర్‌ఖాన్ కుమారుడు అబ్దుల్లాఖాన్, ఆగాపుర,	రు. 25/-
51	2వ ,,	రాజారామ్‌సింగ్ కుమారుడు రాంసింగ్, బేగంబజార్,	15/-
52	3వ ,,	శాయన్న కుమారుడు మల్లేశ, ఛార్‌కమాన్.	10/-
53	ఊరడింపు	హరిరాజ, ఉస్మాన్‌గంజ్.	5/-
54	,,	మూరజ్‌గిరి కుమారుడు విజయగిరి, బేగంబజార్,	5/-
55	,,	మహమ్మద్ గౌస్‌ఖాన్ కుమారుడు మహమ్మద్‌ఖాన్, గోషామహాల్.	5/-
56	,,	హిరామన్ కుమారుడు చింతామన్, బేగంబజార్,	5/-
	దేసీయ కడుపుతోఉన్న ఆవులు:		
57	1 వ బహుమానము	బాలరాజ్ కుమారుడు మల్లేష్ చెంచలగూడ	25/-
58	2 వ ,,	వెంకయ్య కుమారుడు వీరప్ప చెప్పల్‌బజార్	15/-
59	3 వ ,,	బాలయ్య కుమారుడు మల్లేష్ సీతారాంబాగ్.	10/-
60	ఊరడింపు	వెంకటరత్నంకుమారుడు ఎల్లయ్య, దోమల్‌గూడ.	5/-
61	,,	వీరభద్రరావు, నవత్‌నగర్.	5/-
62	,,	పోచయ్య కుమారుడు మల్లయ్య, ఛార్‌కమన్.	5/-
63	,,	మహమ్మద్ ఇజాజ్ కుమారుడు మొహియుద్దిన్, వాంపల్లి.	5/-
	ఆవుపడ్డలు:		
64	3 వ బహుమానము	పోచయ్య కుమారుడు మల్లయ్య, ఛార్‌కమన్,	10/-
65	ఊరడింపు	మహమ్మద్ ఇజాజ్ కుమారుడు మొహియుద్దిన్, వాంపల్లి.	5/-
66	,,	చంద్రయ్య.	5/-
	అంబోతులు:		
67	1 వ బహుమానము	కె.మునుద్దీలాల్ ముక్తియార్‌గంజ్.	25/-
68	ఊరడింపు	మహమ్మద్ మొహియుద్దిన్ వాంపల్లి.	5/-
	క్రుత్రిమ దూడలు:		
69	ఊరడింపు	కె.మునుద్దీలాల్, ముక్తియార్‌గంజ్.	5/-
70	,,	హిరామన్ కుమారుడు చింతామన్, బేగంబజార్.	5/-
71	,,	మహమ్మద్ ఇజాజ్ కుమారుడు మొహియుద్దిన్, వాంపల్లి.	5/-
72	,,	బాలయ్య కుమారుడు బాలయ్య, గాంధీభవన్,	5/-
	పెద్దబరువులు మోయు పశువులు:		
73	1 వ బహుమానము	శంకర్‌లాల్ కుమారుడు సత్యనారాయణ, ముక్తియార్‌గంజ్.	25/-
74	2 వ ,,	ముసాదిలాల్ సురాజ్‌మల్, బేగంబజార్.	15/-
75	3 వ ,,	గ్యారిలాల్, ముక్తియార్‌గంజ్.	10/-
	బార్యరీ మేకలు:		
76	1 వ బహుమానము	కంరుద్దిన్‌హుస్సేన్, మొగల్‌పురా.	15/-
77	2 వ ,,	మౌలానాకుమారుడు మహమ్మద్ యాకుబ్, గోషామహాల్.	10/-
78	3 వ ,,	మల్లయ్య కుమారుడు పోచయ్య, సీతారాంబాగ్.	5/-
79	ఊరడింపు	మహమ్మద్ అబ్దుల్లా కుమారుడు మహమ్మద్‌రహమతుల్లా, |తూప్‌బజార్.	3/-
80	,,	రాంచందర్ సింగ్ కుమారుడు గణేశ్‌సింగ్, మంగల్‌ఘాట్.	3/-
81	,,	బాలాయన్‌సింగ్ భగువాన్‌సింగ్, సీతారాంపేట్.	3/-
	జమ్నాపరి ఆడమేకలు:		
82	1 వ బహుమానము	బురహానుద్దిన్ కుమారుడు రాజ్ అహమ్మద్, బేగంబజార్.	15-
83	2 వ ,,	మీర్‌మహమ్మదలీఖాన్, శాలికమన్.	10/-
84	3 వ ,,	మహమ్మద్ కమ్‌రుద్దిన్ హుస్సేన్, మొగల్‌పుర.	5/-
85	ఊరడింపు	మహమ్మద్ ఉస్మాన్‌ఖాన్, చింతామన్, నూర్‌మహమ్మద్, షేక్‌మహబూబ్, షరీఫ్‌ఖాన్, సైయద్ సాహెల్, గంగాజి, [ఒక్కొక్కరికి]	3/-
	జమ్నాపరి మేకపోతులు:		
86	1 వ బహుమానము	సత్తయ్య కుమారుడు లత్మయ్య, చుడిబజార్.	15/-
87	2 వ ,,	సయ్యద్ సర్‌ఫరాజ్ హుస్సేని, వాంపల్లి.	10/-
88	3 వ ,,	బుర్‌హానుద్దిన్ కుమారుడు నజీర్ అహమద్, బేగంబజార్.	5/-
89	ఊరడింపు	హాజీ అబ్దుల్‌గఫూర్, మహమద్ కుతుబుద్దిన్, శివరాం, సర్దార్ |బహిహంబలిఖాన్, కమల్ అహమద్, ఛొట్టిమలాల్ [ఒక్కొక్కరికి]	3/-
	దేసి మేకలు:		
90	1 వ బహుమానము	మహబూబ్‌సాహెల్	15/-
91	2 వ ,,	షేక్ ఇమాంసాహెబ్.	10/-
92	3 వ ,,	మహమ్మద్ యాకుబ్.	5/-
93	ఊరడింపు బహుమతులు	షరీఫ్‌ఖాన్, హాజీఅబ్దుల్‌గఫూర్, టి.శంకరయ్య, మహమ్మద్‌గఫూర్ గులామ్‌మహమూద్ [ఒక్కొక్కరికి]	3/-
	గొర్రెలు (పొట్టేళ్లు)		
94	3 వ బహుమానము	ఊరపు.	5/-
95	ఊరడింపు బహుమతులు	బాలయ్య, సీతల్‌సింగ్ [ఒక్కొక్కరికి.]	3/-
	పాలపోటీలు: గెదెలు:		
96	ఊరడింపు బహుమతులు	అబ్దుల్ హై [ఒక్కొక్కటి రు 5/-చొ॥ రెండు బహుమతులు.]	
	పాలపోటీ: మేకలు:		
97	1 వ బహుమానము	కంరుద్దిన్‌హుస్సేన్.	20/-
98	2 వ ,,	మహమ్మద్ ఉస్మాన్.	10/-
99	3 వ ,,	కంరుద్దిన్‌హుస్సేన్.	5/-
100	ఊరడింపు	షేక్‌మహబూబ్.	3/-

రోలింగ్‌కప్పులు మరియు షీల్డులు.

1. హెచ్.హెచ్.ది ప్రిన్స్‌ఆఫ్ బీరార్‌చే బహూకరింపబడిన రోలింగ్‌కప్:- అన్నిటిలో మిక్కిలి శ్రేష్ఠమైన పశువు కొరకు మల్లయ్యకు ఇవ్వబడినది.
2. హెచ్.హెచ్, ది ప్రిన్స్‌ఆఫ్ బీరార్‌చే బహూకరింపబడిన రోలింగ్ కప్:- మల్లయ్యకు శ్రేష్ఠమైన దున్నపోతు కొరకు ఇవ్వబడినది.
3. కెప్టెన్ ఏ. వాహెబ్‌చే బహూకరింపబడిన రోలింగ్ కప్:- ఏ.ఏ. డైరీ వారికి ఉత్తమమైన పాల పశువుకొరకు ఇవ్వబడినది.
4. శ్రీ వెంకటముత్తమరావుచే బహూకరింపబడిన రోలింగ్ షీల్డు:- గౌరీలాల్ సేట్‌కు ఉత్తమమైన దేవ్‌ని ఆవుకొరకు ఇవ్వబడినది.
5. డా॥ మిసెస్ వందినిచే బహూకరింపబడిన రోలింగ్ షీల్డు:-ఏ.ఏ. డైరీకు శ్రేష్ఠమైన గేదెకొరకు ఇవ్వబడినది.
6. శ్రీ కె. ఏ. పింటోచే బహూకరింపబడిన రోలింగ్ షీల్డు:- రాజ్ అహమ్మద్‌కు ఉత్తమమైన మేకకొరకు ఇవ్వబడినది.
7. శ్రీ పి. వీరభద్రరావుచే బహూకరింపబడిన రోలింగ్ షీల్డు:- లత్మయ్యకు శ్రేష్ఠమైన పోతు మేకకు ఇవ్వబడినది.

మరో రెండు ఉత్తమ గ్రంథాలకు బహుమతి యివ్వాలని అకాడమీ నిర్ణయం

19 శతాబ్దంలోని తెలుగు సాహిత్యం, దేశోద్ధారక నాగేశ్వరరావుగార్లపై

హైదరాబాద్, జన 13

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యవర్గం నిన్న యిక్కడ సమావేశమై సామెతలు, నుడికారాలపై గ్రంథాలను వచ్చే మార్చి నెల నాటికి ముద్రించాలని నిర్ణయించినది. అకాడమీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రియైన శ్రీ కెవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

తెలుగులో "వృత్తి పదకోశం"ను తయారుచేసే పనిని కొనసాగించాలని కార్యవర్గం నిర్ణయించినది. ఈ పని డా॥ బి. హెచ్. కృష్ణమూర్తి (ఆంధ్ర విశ్వవిద్యాలయం)కు అప్పగించబడింది.

19 శతాబ్దంలోని తెలుగు సాహిత్యం, స్వర్గీయ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు జీవిత చరిత్రపై రెండు ఉత్తమ |గంథాలకు చెరో రు. 2000 1959-60 సంవత్సరంలో బహుకరించాలని కార్యవర్గం నిర్ణయించినది.

ఆ తరువాత అకాడమీ సర్వసభ్య సమావేశం జరిగినప్పుడు కార్యవర్గం రూపొందించిన కార్యక్రమం ఆమోదించబడింది.

సామెతలు నుడికారాల గ్రంథ పేకరణ సందర్భంగా ఏర్పాటయిన ఉపసంఘాల కృషిని కన్వీనర్లు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, బార్ల వెంకటేశ్వరరావుగార్లు వివరించారు. నన్నయ్య విషయమై సమాచారాన్ని సేకరిస్తున్న కమిటీ పనిని డా॥ దివాకర్ల వెంకటావధాని వివరించారు.

అకాడమీ సభ్యుడు శ్రీ భమిడిపాటి రామేశ్వరరావు మృతికి ముందుగా సంతాపం |పకటించబడింది. 1959-60 సంవత్సరపు బడ్జెట్ |ప్రతిపాదనలను, గత సంవత్సర నివేదికను కూడ సమావేశం ఆమోదించినది.

.....

బియ్యం దంపుడు పరిశ్రమ

హైద్రాబాద్, జనవరి 13

1957-58లో బియ్యం దంపుడు కేంద్రాలు 23పనిచేసినవి. మనరాష్ట్రంలో నిజామాబాద్‌జిల్లా మక్లూర్‌లో 19 మంది పనివారలకు ఈ పరిశ్రమలో శిక్షణ ఇవ్వబడినది. 77 |గామాలు బాలుగు పట్టణాలు ఈ పరిశ్రమవల్ల |ప్రయోజనం పొందుచున్నవి.

సంక్రాంతికి ప్రత్యేక ఆకర్షణీయ చిత్రము.

నేడు సా॥ 3.15 నుండి విడుదల

అసమాన వినోద చిత్రమును వెండితెరపై చూచి ఆనందించండి:
మిమ్ముల కడుపుబ్బ నవ్వించు హాస్యరస చిత్రము.

కె. ఎస్. ఫిలిమ్స్

చల్‌తికానామ్‌గాడి

తా॥ అశోక్‌కుమార్, మధుబాల, కిషోర్‌కుమార్, అనూప్‌కుమార్, వీణా, కె. ఎన్. సింగ్, సజ్జన్, ఎస్. ఎన్. బెనర్జి, హెలెన్, కక్కూ.

దర్శకత్వం: సత్యన్‌బోస్. సంగీతం: ఎస్. డి. బర్మన్.

లిరిక్స్: మజ్రూసుల్తాన్‌పురి.

ఒకే పర్యాయము:

అశోక్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు; 3-15. 6-15. 9-30 గం॥

(Trupix) విజయ విడుదల.

21-1-59 బుధవారం గొప్ప విడుదల.

పురజనుల కోరికపై మరియొక పర్యాయము వెండితెర నలంకరించుచున్న మహత్తర పౌరాణిక చిత్రము.

విజయా వారి

"మాయాబజార్"

(పూర్తి పంచరంగుల చిత్రము) (తెలుగు)

తా॥ సావిత్రి, ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, గుమ్మడి, ఎస్. వి. రంగారావు, రేలంగి, సంధ్య సూర్యకాంతం, రమణారెడ్డి, ఆర్. నాగేశ్వరరావు.

ప్యారడైజ్ - సికింద్రాబాద్.

(Trupix) విజయ విడుదల.

16-1-1959 (శుక్రవారం) సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల

అద్భుతమైన నటన, సాహసకృత్యములతో నిండిన మహత్తర చిత్రం

నేషనల్ ఆర్ట్ థియేటర్స్ వారి * జయసింహ *

తా॥ అంజలి- యన్. టి. రామారావు- రేలంగి- వహీదారహమాన్-

మినర్వా టాకీస్ - సికింద్రాబాద్.

(Oima) చక్రమియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

రాజశ్రీ వారి

'సతీఅనసూయ'

(తెలుగు)

తా॥ అంజలి, జమున, గుమ్మడి & రేలంగి.

రీగల్ టాకీస్- హైద్రాబాద్.

నేడు 8 ఆటలు: 2-45, 6-0 & 9-30 గం॥

(Cima) రాజశ్రీ విడుదల.

పొంగల్ ఆకర్షణీయ చిత్రము.

నేడు సా॥ 3-30, 6-30, 9-30 గం॥

ఆర్. ఆర్. పిక్చర్స్

* కార్తవరాయని కథ *

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, రమణారెడ్డి, గిరిజ.

జగత్ టాకీస్ - హైదాబాదు.

[Bahar]

16-1-1959 శుక్రవారం గొప్ప విడుదల

మార్స్‌టి మూవీస్ సమర్పించు

* దాగ్ *

(కొత్తప్రింటు)

తా॥ దిలీప్‌కుమార్, నిమ్మి, ఉషాకిరణ్.

సంగీతం: శంకర్ జైకిషన్. దర్శకత్వం: అమియాచక్రవర్తి.

కమల్ - హైదరాబాద్.

(Trupix)

dPrintedandPublished by N. NarothamReddy MA for the Golkonda Publication Ltd at theGolkonda Press Hyderabad A P.